# నినాదం

నిఖార్సైన జర్నలిజం

## హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి

మంగళవారం, ఆగస్టు 11, 2026 పేజీలు : 8


## కొండా లక్ష్మణ్‌ను సస్పెండ్ చేసాం



- రైస్ మిల్లుల గోల్మాల్ కు పార్టీకి సంబంధం లేదు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు

జగిత్యాల, ఆగస్టు 10(నినాదం): జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కొండా లక్ష్మణ్ ను తమ పార్టీ నుండి సస్పెండ్ చేసామని బీజేపీ జిల్లా బాధ్యులు యాదగిరి ప్రకటించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ లేఖ విడుదలచేసారు. అక్రమంగా బియ్యం నిల్వలు,సీఎంఆర్ స్కామ్, ప్రభు త్వం, ప్రజలన్ని మోసగించిన సదరు లక్ష్మణ్ కు పార్టీలో గల ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసినట్లు ఆయన తన లేఖలో పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు తో చర్చించి ఈ వేటు వేసినట్లు తెలిపారు. కొండా లక్ష్మణ్ వ్యక్తిగత వ్యపారాలు, దందా లతో తమకు ఏమాత్రం సంబంధంలేదని యాదగిరి బాబు స్పష్టంచేసారు.





7లో

## పెద్ది సేవలు చిరస్మరణీయం

- నల్లబెల్లిలో ఘనంగా సంతాప సభ
- కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ అగ్రనేతల హాజరు.
- అధికారంలోకి రాగానే నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు కేటీఆర్

నల్లబెల్లి, ఆగస్టు 10 (నినాదం): తెలంగాణఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతికి సంతాపంగా నల్లబెల్లిలో నిర్వహించిన సంతాప సభకు బీఆర్ఎస్ అగ్రనేతలు తరలివచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్

## రెండో బ్యాచ్ తరగతులు

-నిరుద్యోగ యువతకు అన్ని విధాలుగా అండగా ఉంటా : సుశీకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి



7లో

కల్వకుర్తి, ఆగస్టు 10 (నినాదం): కల్వకుర్తి నియోజకవర్గ గ్రామీణ ప్రాంత యువత పోలీస్ ఉద్యోగాలు సాధించేందుకు చేయూత అందించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ రెండో బ్యాచ్‌ను ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుశీకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఈ శిక్షణ



## గోపాలపురం - దమ్మపేట రహదారిపై

# 'మృత్యు మలుపు'



- రాత్రి వేళల్లో తీవ్ర అంధకారం
- పెను ప్రమాదాలకు పొంచి ఉన్న ముప్పు
- నిద్రావస్థలో సంబంధిత అధికారులు

గోపాలపురం నుండి దమ్మపేట వెళ్లే ప్రధాన పాల్వంచ రహదారి నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే మార్గం కానీ, ప్రస్తుతం ఈ రహదారి వాహనదారుల పాలిట 'మృత్యుపాశం'లా మారింది. ముఖ్యంగా ఈ మార్గంలో ఉన్న అత్యంత ప్రమాదకరమైన మూలమలుపు వద్ద పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ఎదురుగా వచ్చే వాహనం ఏమాత్రం కనిపించని ప్రమాదకరమైన ఆ మలుపుపై ప్రయాణించాలంటేనే జనం వణికిపోతున్నారు. ఇంతటి ప్రమాదకర స్థితి కళ్లముందే కనిపిస్తున్నా.. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు మాత్రం 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరిస్తుండటంపై స్థానికంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. -దమ్మపేట, (నినాదం)

7లో

సమస్యలపై

## నిరంతరం పోరాడుతాం



టిడబ్ల్యూజెయఫ్ కార్యదర్శి సత్యం

పటాన్చెరు, ఆగస్టు 10 (నినాదం): జర్నలిస్టుల సమస్యలపై యూనియన్లకు అతీతంగా నిరంతరం పోరాడతామని పటాన్ చెరు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యదర్శి కొత్తకొండ సత్యం అన్నారు. సోమవారం నాడు జిన్నారం మున్సిపల్ కేంద్రంలోపలువురు సీనియర్ జర్నలిస్టులు ఇటీవల పటాన్చెరు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడో మహాసభలో కార్యదర్శిగా తిరిగి కొత్తకొండ సత్యం ఎన్నికైన సందర్భంగా వారికి శాలువాతో ఘనంగా సత్కరించి శు భకాంక్షలు చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి సత్యం మాట్లాడుతూ మా యొక్క ఫెడరేషన్ సంఘంపై అభిమానంతో మమ్మల్ని సత్కరించిన జర్నలిస్టులకు పటాన్ చెరు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డివిజన్ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# దివ్యాంగుల పరిరక్షణ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### -జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు నారందాస్ శ్రీశైలం



**తెలకపల్లి మండలం ఆగస్టు 10 (నినాదం):** తెలకపల్లి మండలంలో సోమవారం నాడు నాడు జిల్లా దివ్యాంగుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో తెలకపల్లి దివ్యాంగుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు నారందాస్ శ్రీశైలం, జిల్లా కార్యదర్శి మొల్గర పరశురాములు తెలిపారు.తెలకపల్లి దివ్యాంగ మండల కమిటీ అధ్యక్షులుగా బోడ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగనూలు శివరాం, కోశాధికారిగా గువ్వల సుదర్శన్,ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు,గౌరవ అధ్యక్షులుగా చెటమొని కాంతయ్య,కార్యవర్గ సభ్యులుగా శ్యామ్,గణేష్, ఆంజనేయులు,శివప్రసాద్ గౌడ్, రవి,రాజు లనుఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాలలోని దివ్యాంగుల సమస్యలపై పరిష్కార దిశగా కమిటీ పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యానమోని రామకృష్ణ, వడ్డేమాన్ రాజు, మంతటి కృష్ణ, శేఖర్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో తొగుటలో జైల్ బరో



**తొగుట ఆగస్టు 10( నినాదం):** తొగుటలో రాస్తారోకో నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు కార్మికులు.కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి.కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్పొరేట్లకు అనుకూల విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ బరో సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా తొగుట మండల కేంద్రంలో ర్యాలీ అనంతరం రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు తొగుట మండల కన్వీనర్ ఏ. వసంత మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ఆ రోజుల్లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ,రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు జైల్ భరో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసి కార్పొరేట్ పరిశ్రమ అధిపతులకు మేలు చేస్తుందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను బీజేపీ కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రైతులకు అన్యాయం చేసే విధంగా విత్తన చట్టాన్ని తీసుకువచ్చి కార్పొరేట్ బహుళజాతి సంస్థలకు అప్పగిస్తుందని దీనివల్ల రైతులు పూర్తిగా దివాలా తీసే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 2025 విద్యుత్ సవరణ బిల్లు వలన రాష్ట్ర ప్రభుత్వాల హక్కులు కోల్పోయి విద్యుత్తు ప్రైవేటీకరణ జరుగుతుందని, దీనివల్ల రైతులకు ఉచిత విద్యుత్ కోల్పోయి విద్యుత్ బారాలతో ప్రజలు మోయలేని విధంగా తయారవుతుందని విమర్శించారు.విత్తన చట్టం మరియు విద్యుత్ సవరణ 2025 బిల్లులను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ పేరు తొలగిస్తూ విబి జిరామ్ జి చట్టంగా పేరు మార్పును వెనక్కు తీసుకొని ఉపాధి హామీ 2005 చట్టం యదావిధంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ విధానాలను వెనక్కు తీసుకొని కార్మికులు, రైతులు, ప్రజలకు మేలు చేసే విధంగా చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి


**నల్లబెల్లి, ఆగస్టు 10 (నినాదం):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ చేపట్టే ఉద్యమాల్లో ప్రజలు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్మియాపిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు సీపీఐ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో ఆగస్టు 9 నుంచి 14 వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాదయాత్రలో భాగంగా నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మోదీ ప్రభుత్వం గత పన్నెండేళ్లుగా ప్రజావ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పాలన సాగిస్తోందని బాష్మియా ఆరోపించారు. దేశంలో నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారని అన్నారు. ఈ సమస్యలను ప్రజలకు వివరించిచైతన్యపరిచేందుకే పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు.సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ.. 2014 ఎన్నికల సమయంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నల్లధనం వెనక్కి తీసుకొస్తామని కేంద్ర ప్రభుత్వం హామీలు ఇచ్చిందన్నారు. పన్నెండేళ్లు గడిచినా ఆ హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను నిరాశకు గురిచేస్తున్నారని అన్నారు.రైతులు పండించిన పంటలకు కొనుగోలు భరోసా లేకుండా చేస్తున్నారని, ఉపాధిహామీ పథకానికి కూడా గ్యారెంటీ లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. ప్రశ్నపత్రాల లీకేజీలతో విద్యార్థుల జీవితాలతోచెలగాటమాడుతున్నారని అన్నారు.కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రుణమాఫీలు చేస్తూ సామాన్య ప్రజలపై పన్నుల భారాన్ని పెంచడాన్ని సీపీఐ వ్యతిరేకిస్తోందని కుమారస్వామి తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అప్పగించే చర్యలను అడ్డుకోవడానికి సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఉద్యమాలకు ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు.సెప్టెంబరు 1న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో సీపీఐ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు.అనంతరం మండల కార్యదర్శి పరికి కోర్నేలు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు దండు లక్ష్మణ్, పనాస ప్రసాద్, కార్యవర్గ సభ్యులు గుండె భద్రి, ఖాద్రీ, శరత్, సువర్ణ, రహేలా, శ్వేత, మున్నీ, జన్ను రాజు, సాంబమూర్తి, ఆరెల్లి రవి, అక్బర్ పాదుషా, ఓర్సు రాజు, మండల సహాయ కార్యదర్శులు మామిండ్ల పెద్ద ఐలయ్య, కడియాల క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుంభాల రాజవ్వ మృతి బాధాకరం






**-జర్నలిస్టు కుంభాల రవీందర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**-కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**

**-మానవతకు మారుపేరుగా నిలిచిన రాజవ్వ సేవలు మరువలేనివి**

**దుబ్బాక , ఆగస్టు 10 (నినాదం):** జర్నలిస్టు కుంభాల రవీందర్ తల్లి కుంభాల రాజవ్వ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం దుబ్బాక మండలం పెద్దచీకోడ్ గ్రామంలోని కుంభాల రవీందర్ నివాసానికి చేరుకున్న బక్కి వెంకటయ్య, కుంభాల కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. కుంభాల రాజవ్వ మానవతకు మరో పేరుగా నిలిచిన గొప్ప మనసున్న మహిళ అని కొనియాడారు. జీవితంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడారని, కుటుంబం కోసం ఎన్నో త్యాగాలు చేశారని గుర్తుచేశారు. తన జీవితంలో ఎదురైన ప్రతికూల పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొంటూ కుటుంబ సభ్యులకు అండగా నిలిచారని తెలిపారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్యం పూర్తిగా క్షీణించిన అనంతరం కుంభాల రాజవ్వ మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. ఆమె మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని, ముఖ్యంగా తల్లి మృతితో కుంభాల రవీందర్ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోవడం కలచి వేసిందన్నారు. రాజవ్వ తన మంచి మనసు, ఆప్యాయత, సేవాభావంతో గ్రామ ప్రజలతో పాటు పరిచయ స్తులందరి మన్ననలు పొందారని తెలిపారు.తల్లిని కోల్పోవడం జీవితంలో పూడ్చలేని లోటని, అయితే కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండి ఆమె జ్ఞాపకా లను స్మరించుకుంటూ ముందుకు సాగా లని బక్కి వెంకటయ్య సూచించారు. ఈ విషాద సమయంలో కుంభాల కుటుం బానికి తనతో పాటు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కుంభాల రాజవ్వ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమురె నరేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పరశ దేవరాజు, సర్పంచుల ఫోరం కన్వీనర్ గుర్రాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగురపు బాల్రెడ్డి, మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ లచ్చుమ్మగారి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ కరికే భాస్కర్, జర్నలిస్టు బండ నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు ముత్యంపేట పర్వతాలు, శెట్టి కృష్ణమరాజు, బెస్త పోలీస్ రాజు, బొంగారం వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు బండ అనిల్, కమ్మరి శ్రీనివాస్, వనం కనకయ్య, బండ హనుమంతు, మాడ అశోక్, అలుగుల ప్రకాష్, బండ రామస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే కన్స్యూమర్ అసోసియేషన్ జిల్లా, రాష్ట్ర నాయకత్వం, కవి గాయకులు కమ్మర్ నరసింహులు, బండమీది మల్లయ్య, కన్స్యూమర్ అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలు నెల్లుట్ల నరసవ్వ, మహిళా కార్యదర్శి సంధిరెడ్డి శంకరవ్వ, దుబ్బాక పరుశరాములు, శివవ్వ, కనుకయ్య తదితరులు కుంభాల కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కుంభాల రాజవ్వ మృతి పట్ల గ్రామస్తులు, ఆత్మీయ మిత్రులు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, వివిధ సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# కరీంనగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త శ్రీకాంత్‌పై దాడి



**కరీంనగర్, ఆగస్టు 10(నినాదం) :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కిసాన్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త శ్రీకాంత్‌పై జరిగిన దాడి తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీకాంత్‌ను మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడారు.

**దాడుల సంస్కృతిని తెచ్చింది బీజేపీనే: గంగుల కమలాకర్**

మేయర్ పీఠం ఇస్తే దాడులా? కరీంనగర్ ప్రజలు బీజేపీకి మేయర్ పదవిని కట్టబెడితే, వారు నగరంలో 'దాడుల సంస్కృతి'కి తెరలేపారని గంగుల కమలాకర్ మండిపడ్డారు .గతంలో బీఆర్ఎస్ రెండు పర్యాయాలు మేయర్ పీఠం అధిరోహించినా, అలాగే కాంగ్రెస్ హయాంలోనూ కరీంనగర్‌లో ఎప్పుడూ ఇలాంటి దాడులు జరగలేదని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన సుపరిపాలన అందించామని గుర్తుచేశారు.

**కక్షసాధింపు చర్యలు:**

బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలలో తిరుగుతున్నాడనే అక్కసుతోనే బీజేపీ కార్పొరేటర్ సోమిడి వేణు తన అనుచరులతో కలిసి రోడ్డుపై శ్రీకాంత్‌పై ఇనుప రాడ్లతో పాశవికంగా దాడి చేశారని ఆరోపించారు. శ్రీకాంత్ చనిపోయాడని భావించి వారు అక్కడి నుంచి పరారయ్యారని తెలిపారు.

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ప్రశ్నలు...పోలీసుల తీరుపై ప్రశంసలు**

కరీంనగర్‌ప్రజలకు ఏం సంకేతాలు ఇస్తున్నారు? కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు పార్టీలో ఏం జరుగుతుందో అర్థమవుతుందా?"అని గంగుల ప్రశ్నించారు.గతంలో తన కార్యాలయం పై దాడి జరిగినప్పుడే హోం మంత్రి హోదాలో ఉన్నవారు స్పందించి చర్యలు తీసుకుని ఉంటే,నేడు ఇలాంటి దాడులు పునరావృతం కాకపోయేవని అన్నారు. కిసాన్ నగర్‌లో తాము రోడ్లు వేయిస్తే, బీజేపీ నాయకులు రాడ్లతో ప్రజలపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. గెలిచి మూడునెలలు కూడాకాక ముందే దాడులకు తెరలేపారని ధ్వజమెత్తారు.

**పోలీసుల పనితీరు:**

పోలీసులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడం అభినందనీ యమని పేర్కొన్నారు. రౌడీషీటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ పార్టీవారైనా సరే చట్టం ముందు శిక్షించాల్సిందేనని స్పష్టం చేశారు.

**అభివృద్ధి వర్సెస్ విధ్వంసం**

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్‌ను రూ.1,650 కోట్లతో అత్యద్భుతంగా, సురక్షితమైన 'స్మార్ట్ సిటీ'గా తీర్చిదిద్దామని తెలిపారు.కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ నగరానికి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తారనుకుంటే, కేవలం దాడుల సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు.కరీంనగర్ ఎప్పుడూ శాంతియుతంగా, సేఫ్ సిటీగా ఉండాలని ఆకాంక్షించారు.

**బీఆర్ఎస్ శ్రేణులకు పూర్తి భరోసా...**

బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ తన కార్యకర్తలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యకర్తలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ త్వరలోనే కరీంనగర్‌కు రానున్నట్లు తెలిపారు.రెండేళ్లలో ఈ ప్రభుత్వం తొలగిపోతుంది, ప్రతి ఒక్కరి లెక్కలు తేలుస్తాము. మేము కూడా ప్రతిదాడులు చేయము కానీ చట్టం ముందే దోషులను నిలబెడతాము" అని హెచ్చరించారు.ఈ ఘటనపై కేంద్ర మంత్రి స్పందించి, హింసకు పాల్పడిన వారిని పార్టీ నుండి సస్పెండ్ చేసి తమ నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే గంగుల తో పాటు బిఆర్ఎస్ కార్పొరేటర్లు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతల చేయూత అభినందనీయం

**-డీవీఆర్ పుట్టినరోజు సందర్భంగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో పెయింటింగ్, ఫ్యాన్లు అందించిన దాతలు గుడుపల్లి శ్రీకాంత్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్**



**చేవెళ్ళ ఆగస్టు 10 (నినాదం):**-ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకొచ్చి తమవంతు సహకారం అందించడం అభినందనీయమని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా దాతలు గుడుపల్లి శ్రీకాంత్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ స్వంత డబ్బులతో పాఠశాలలో వంటగది, భవనం ముందు భాగంలో పెయింటింగ్, బోధనా గదిలో గోడ నిర్మాణం చేపట్టడంతో పాటు విద్యార్థుల సౌకర్యార్థం కోసం10 ట్యూబ్‌లైట్లు, 2 సీలింగ్ ఫ్యాన్లు, 2 టేబుల్ ఫ్యాన్లు అందజేశారు. అంతకుముందు విద్యార్థులు మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి దంపతులకు విద్యార్థులు పూల వర్షం కురిపించి ఘనస్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి చాక్లెట్లు అందజేశారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి చదువు, పాఠశాలలోని సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి వ్యక్తిగతంగా ఖర్చు చేసి వసతులు కల్పించిన గుడుపల్లి శ్రీకాంత్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ లను ఆమె అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో దాతల సహకారం ఎంతో అవసరమని, భవిష్యత్తులో మరింత మంది దాతలు ముందుకొచ్చి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, కృష్ణానాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, నాయకులు రాజవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అత్తెల్లి రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, వడ్ల ఆనంద్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# తైక్వాండో పోటీల్లో విద్యార్థికి రజత పతకం



**చేవెళ్ల ఆగస్టు10( నినాదం):-** కరీంనగర్‌లో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో సంస్కృతి పాఠశాల ఆరో తరగతి విద్యార్థి జి. కుషాల్ రజత పతకం సాధించాడు. ప్రతిభ, క్రమశిక్షణతో పోటీల్లో రాణించిన కుషాల్‌ను పాఠశాల కరస్పాండెంట్ ఏ. శశిపాల్‌రెడ్డి అభినందించారు. క్రీడల్లో నూ విద్యార్థులు చురుగ్గా పాల్గొని ఆత్మ విశ్వాసం, క్రమశిక్షణ పెంపొందించు కోవాలని సూచించారు. పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు కుషాల్‌కు అభినందనలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా బోనాల పండుగ

**-సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనం.**

**-సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్.**





**చేవెళ్ల ఆగస్టు 10 ( నినాదం):-** చేవెళ్ల నియోజక వర్గం షాబాద్ పరిధిలోని నాగర్‌గూడ గ్రామంలో ఆదివారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లి నల్లపోచమ్మ, ముత్యాలమ్మ అమ్మ వార్లకు బోనం, మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్ మాట్లాడు తూ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతిరూపం బోనాల పండుగ అని తెలిపా రు..గ్రామంలో ఉన్న ఎల్లమ్మ, మైసమ్మ, దుర్గమ్మ, పోచమ్మలకు మహిళలు బోనాలు నివేదించారు. బోనాల సందర్భంగా డప్పుచప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు అంబేద్కర్ సంఘం మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు..

## ఐక్యత ఫౌండేషన్ చొరవతో తాగు నీటి శుభ్రతకు చర్యలు

**-సుశీకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్**



**కల్వకుర్తి ఆగస్టు 10 (నినాదం):** తలకొండపల్లి మండలంలోని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తలకొండపల్లి మండలంలోనీ పడకల్ గ్రామ పంచాయతీ పరిధిలో జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో వాటర్ ట్యాంక్‌ను ప్రత్యేక పద్ధతిలో శుభ్రపరిచారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పడకల్ గ్రామ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ఉప సర్పంచ్ రాఘవేందర్ మరియు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వర్ష కాలం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు.ప్రతి ఒక్కరూ గ్రామంలోని తాగునీటి నిల్వ ట్యాంకును ఆధునిక జర్మన్ టెక్నాలజీతో పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడి, ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు తాగునీటి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, ఎల్లప్పుడూ ఆయనకు రుణపడి ఉంటామని రానున్న రోజుల్లో ఆయనకు మా సహాయ సహకారాలు ఉంటాయని వారు అన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో కూడా నిర్వహించాలని ఐక్యత ఫౌండేషన్‌ను చైర్మన్ సుశీకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆత్మీయ నేత ఆశీర్వాదాలతో.. శిశుపాల్ జన్మదిన వేడుకలు..



చేవెళ్ల ఆగస్టు 10 (నినాదం) : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును సోమవారం నగరంలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శిశుపాల్ తన జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు ఆశీర్వాదం తీసుకున్నారు. శిశుపాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన హరీశ్‌రావు, ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## పాత తలుపు పడి ఏడేళ్ల బాలిక మృతి



వెల్దుర్తి, ఆగస్టు 10 (నినాదం): పాత తలుపు మీదికి పడటంతో తీవ్ర గాయాలపాలై ఏడేళ్ల బాలిక మృతి చెందిన విషాద సంఘటన యెల్దుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే సోమవారం నాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... యెల్దుర్తి పంచాయతీ కార్మికుడైన ఆశాల ఏసు కుమార్తె అలేఖ్య (7) సోమవారం ఉదయం ఇంటి బయట ఆడుకుంటోంది. ఈ క్రమంలో అక్కడే పక్కన ఉంచిన పాత తలుపును, డోర్‌ఫ్రేమ్‌ను ఎక్కేందుకు చిన్నారి ప్రయత్నించింది. ఒక్కసారిగా ఆ తలుపు, ఫ్రేమ్‌తో సహా చిన్నారిపై పడిపోవడంతో ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే బాలికను చికిత్స నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బాలిక మృతి చెందింది. ఈ ఘటనపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని తండ్రి ఏసు స్పష్టం చేయగా, వెల్దుర్తి ఎస్సై కర్ణాకర్ రెడ్డి కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నారు. కంటికి రెప్పలా చూసుకుంటున్న కుమార్తె కళ్లముందే అనంత లోకాలకు వెళ్లడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

## పల్లెల్లో ఉన్న పట్టుదల పరిశుభ్రతకు నిదర్శనం

### -పట్టణాల్లో ఎప్పుడో చేస్తారో భగవంతుడా కనికరించు



వెల్దుర్తి, ఆగస్టు 10 (నినాదం): మాసాయిపేట మండలం చెట్లా తిమ్మాయిపల్లి గ్రామంలో వర్షాకాలం సీజన్లలో వర్షాలు కురుస్తుండడం వల్ల జబ్బులు వచ్చే అవకాశం ఉందని గ్రామ సర్పంచ్ సఫాయి కార్మికులతో మాట్లాడడం జరిగింది అనంతరం గ్రామములో ప్రతిరోజు రోడ్లు మురికి కాలువలు శుభ్రత చేయడం జరుగుతుంది అదేవిధంగా గ్రామంలో ఎలాంటి మురికి కాల్వల ప్రక్కన వార్డులలో ఎలాంటి దోమల బెడద లేకుండా విష పరుగులు సంచరించకుండా గ్రామములో వార్డుల వారిగా పిచికారి చేపించడం జరిగింది.



# నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి

**-నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలి**
**-కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలి**
**-ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి**
**-ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వడ్ల సత్యనారాయణ**




చేవెళ్ల ఆగస్టు 10( నినాదం):- కార్మికుల హక్కులను కాలు రాస్తున్న కేంద్ర ప్రభుత్వం వైఖరి నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వడ్ల సత్యనారాయణ పేర్కొన్నారు..రాష్ట్ర ఏఐటీయూసీ పిలుపులో భాగంగా క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో, సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జైలు భరో కార్యక్రమాన్ని ఏఐటియుసి మండల అధ్యక్షుడు బాబురావు అధ్యక్షతన నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత వడ పారిశ్రామికవేత్తలకు కొమ్ము కాస్తూ పోరాడి సాధించుకుండా 44 రకాల కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయానికి గురి చేశాడని రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని దానికి అనుగుణంగా కార్మికుల యొక్క జీతభత్యాలు పెరగటం లేదని తెలిపారు అదేవిధంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు వడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతూ ఉంటే భారతదేశంలో మాత్రం దానికి భిన్నంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల వలన కార్మికులకు 12 గంటల పని దినాలు వస్తాయని దానికి తగ్గట్టుగా జీతాలు పెరగవు అని యూనియన్ పెట్టుకునే అవకాశం దక్కకుండా పోతుందని కార్మికులు యజమాని దగ్గర బానిసలుగా పని చేయవలసిన ఆవశ్యకత ఏర్పడుతుందని అందుకే కార్మిక వర్గం ఐక్యమత్యంగా ఉండి నాలుగు లేబర్ కోడ్ లు రద్దు అయ్యే వరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వడ్ల మంజుల ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య ఏ ఐ ఎస్ ఎఫ్ మండల నాయకుడు అశోక్ ఓ బి సి మండల అధ్యక్షుడు జే శ్రీను బిఓసి నాయకుడు శ్రీనివాస్ భవన నిర్మాణ రంగ కార్మికులు బాబు హనుమంతు లలిత వెంకటమ్మ భాగ్యమ్మపాల్గొన్నారు.

# ఫోర్‌లైన్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి

**-మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్ రెడ్డి -ఇబ్రహీంపట్నం ఏసీపీ కె వి పి రాజు**
**-ఇబ్రహీంపట్నం చౌరస్తాలో మంత్రి కోమటిరెడ్డి**
**-వెంకటరెడ్డికి ఘన స్వాగతం**




ఇబ్రహీంపట్నం, (నినాదం): నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్న వరుణ యాగానికి బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు ‌ఉ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం చౌరస్తాలో మర్రి నిరంజన్ రెడ్డి గారు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం చౌరస్తా వద్ద మంత్రి గారిని కలిసి నియోజకవర్గానికి సంబం ధించిన పలు ముఖ్యమైన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా ఇబ్రహీంపట్నం (ఖానాపూర్ గేట్) నుంచి గురునానక్ కాలేజీ మీదుగా మాల్ వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్‌తో కూడిన ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మర్రి నిరంజన్ రెడ్డి గారు, ఇబ్రహీంపట్నం ఏసీపీ కె.పి. వి. రాజు గారు మంత్రి గారిని కోరారు. ఈ రహదారి ద్వారా ప్రతిరోజూ వ్యాపా రస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, కూలీలు తదితర వేలాది మంది హైదరాబాద్ వైపు ప్రయాణిస్తుండటంతో రహదారిపై ట్రాఫిక్ రద్దీ రోజురోజుకూ పెరుగుతోందని, అదే సమయంలో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు.నిన్న తక్కలపల్లి వార్డు మెంబర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఫోర్‌లైన్ రోడ్డు పనులను సెంట్రల్ లైటింగ్‌తో కలిపి తక్షణమే ప్రారంభించాల్సిన అవసరం ఉందని మర్రి నిరంజన్ రెడ్డి గారు మంత్రి గారిని కోరారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం (వీఊఉ-ఞుఎ వీముశ్రీ) కార్మికులు, వంట సిబ్బందికి గ్యాస్ సిలిండర్లు అందించాలని కూడా మంత్రి గారిని కోరారు. దీనిపై మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు వెంటనే జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి గ్యాస్ సిలిండర్లు అందించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధి కోసం నాబార్డ్ పథకం ద్వారా నిధులు కేటాయించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఇబ్రహీం పట్నం నియోజకవర్గ ప్రజల తరఫున మర్రి నిరంజన్ రెడ్డి గారు హృదయ పూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలునాయక్ గారు, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదం నుంచి భారతదేశాన్ని కాపాడుకోవాలి



ఇబ్రహీంపట్నం, న్యూస్ : క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ లు, మతోన్మాదం నుండి భారతదేశాన్ని కాపాడుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య పిలుపునిచ్చారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యా ప్తంగా జైల్ భరో కు పిలుపునిచ్చారు. సో మవారం ఇబ్రహీంపట్నం సాగర్ రహదా రిపై రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై బైఠాయించడంతో నాయకులను అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమానికి మద్దతు ప్రకటించిన సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతం త్ర కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్, పెట్టుబడు దారులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా భారతదేశాన్ని కాపాడుకోవాలన్నారు. బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద, సంస్కరణలను వేగవంతంగా అమలు చేస్తున్నారు. అందులో భాగంగానే లేబర్ కోడ్ ల అమలుకు ఫైనల్ రూల్స్ ను నోటిఫై చేసింది. 2025విద్యుత్ సవర ణల బిల్లు, విత్తన చట్టానికి ప్రతిపాదిం చారు. సులభతర వ్యాపారం పేరుతో పెట్టుబడిదారుల గరిష్ట లాభాల కోసం కార్మిక చట్టాలను రద్దు చేశారు. రోజు వారి పని దినాన్ని 8గంటల నుండి 12 గంటలకు పెంచుకునేందుకు యాజమా న్యాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. సమ్మె హక్కును కాలరాస్తూ ఆంక్షలు విధిం చారు. కార్మిక సంఘాల గుర్తింపు, రిజిస్ట్రేషన్ ను కష్టతరం చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ గాలికి వదిలేశారు. కార్మికుల ఉద్యోగ భద్రత, కనీస వేతనానికి నోచుకునే పరిస్థితి లేదు. లేబర్ కోడ్స్ అమలు అయితే తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులు కోల్పోతారు.

# దగుల్బాజీ భారాస పార్టీ నాయకుల చిల్లర రాజకీయాలు మానుకోవాలి



**అమరచింత, ఆగస్టు 10, (నినాదం):** సిగ్గు ఎగ్గూ అంటూ స్థాయి మర్చిపోయి అడ్డమైన వాగుడు వాగుతున్న దగుల్బాజీ భారాస చిల్లర నాయకుల మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని మదనపురం కాంగ్రెస్ మండల అధ్యక్షులు జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకో నీకు దమ్ముంటే ఆధారాలు ఉంటే 10 ఏళ్ల మీ పాలన,30 నెలల మా ప్రజా ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమా...?ఆడోడు ఇడోడు మోపై అడ్డం పొడువు మాట్లాడుతున్నారు.గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టులను గాలికొదిలేసి, ఇప్పుడు ప్రతిపక్షంలోకి రాగానే గాలి తిరుగుళ్లు తిరుగుతూ చిల్లర రాజకీయాలు చేయడం దీ=నా నాయకులకు అలవాటుగా మారిందని మండిపడ్డారు.మాజీ జడ్పీటీసీ కృష్ణయ్య, బారాస నాయకులు స్థాయి మర్చిపోయి చేసిన అవాస్తవలను అబద్దాలను చిల్లర ఆరోపణలను తిప్పికొడుతూన్నాం.2016వ సంవత్సరంలో మీ దగుల్బాజీ దీ=నా ప్రభుత్వమే అధికారంలో ఉంది,ఆ రోజు రామన్ పాడు రిజర్వాయర్ ఎండిపోయి, పంటలు పండక రైతులు నెత్తిన చేతులు పెట్టుకొని రోడ్డెక్కిన మాట నిజం కాదా? ఆ రోజు ప్రకృతి కరుణించలేదు ప్రకృతి వైపరీత్యాలు ఇక్కడే కాదు దేశ వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి కాబట్టి వర్షాలు పడలేదని గ్రహించి మేము ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎగువ నుంచి వస్తున్న నీటిని జాగ్రత్తగా ఒడిసిపడుతూ అవసరం మేర సాగునీటిని విడుదల చేస్తున్నాం.ఎటువంటి చిల్లర రాజకీయాలు చేయలేదు.2019లో సరళ సాగర్ నిండితే, ప్రాజెక్టుకు ముప్పు ఉందంటూ 'వెలుగు' పేపర్‌లో వార్తలు వచ్చినా మీ నాయకులు పట్టించుకోలేదు. సరళ సాగర్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదలకుండా నిర్లక్ష్యం చేసింది ఎవరు..?మీ నాయకులంతా చట్టాపట్టాలేసుకుని గోవా టూర్ వెళ్లి ఎంజాయ్ చేసిన విషయం మర్చిపోయావా... అని ప్రశ్నించారు.దాని ఫలితంగానే డిసెంబర్ 31న సరళ సాగర్ ప్రాజెక్టు కట్ట తెగిపోయింది! రైతులు చెరువు తెగిందని లబో దిబో మనీ మొత్తుకుంటుంటే తెగిన చెరువును చూసి సంతోషిస్తూ ఇసుక వ్యాపారం చేసుకున్న చరిత్ర మీది కాదా? సరళ సాగర్ ప్రాజెక్టు నాశనమవ్వడానికి, రైతులు ఆగం కావడానికి అసలు కారణం దీ=నా నాయకుల నిర్లక్ష్యం కాదా?గురిగింజ తన కింద నలుపు ఎరగనట్లు ఉంది మీ వ్యవహారం!ఎల్-నినో ఎఫెక్ట్ వల్ల అనుకున్నంతగా వర్షాలు పడలేదు. అయినప్పటికీ, మన దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు, రైతు బాంధవుడు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి రైతు ప్రయోజనాలే పరమావధిగా ఆలోచించారు.వరద నీరువస్తుందనే ఆశతో రామన్ పాడు దగ్గర ముందస్తుగానే మోటార్లు స్టార్ట్ చేయించారు.ఈ అరకొర నీటితో రైతులు పంటలు వేస్తే, చివరికి సాగునీరు అందక తీవ్రంగా నష్టపోతారని ఎమ్మెల్యే ముందుగానే గ్రహించారు.అందుకే మదనాపురం మార్కెట్ యార్డ్‌లో రైతులతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.ఆ సమావేశంలో రైతులే స్వచ్ఛందంగా ఏకగ్రీవ తీర్మానం చేసి,ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని వదిలితే పంటలు పండవని భావించి లి"క్రాప్ హాలిడే"లి ప్రకటించారు.రైతుల మేలు కోరి, స్వయంగా రైతులే తీసుకున్న నిర్ణయాన్ని కూడా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం బారాస నాయకుల దిగజారుడు తనానికి ప్రత్యక్ష నిదర్శనం. సోయి లేకుండా, అసలు నిజాలు తెలుసుకోకుండా మాట్లాడటం మానుకోవాలని తీవ్రంగా హెచ్చరిస్తున్నాం.మీ ప్రభుత్వ హయంలో శ్రీశ్రీశ్రీ కురుమూర్తి రాయ లిఫ్టు రెండు సంవత్సరాలు మూతపడడంతో మా ప్రభుత్వం వచ్చాక అటి లిఫ్ట్ కు మరమ్మతులు చేయించి ప్రతి పంటకు నీరు అందిస్తున్నారు ఇప్పటివరకు కూడా రైతులకు ఎలాంటి డోక లేకుండా సాగు నీరు అందిస్తున్నారు ఆదివారం రోజు గౌరవ ఎమ్మెల్యే గారు రైతులకు సూచనలు ఇచ్చి కురుమూర్తి రాయ లిఫ్ట్ ను ప్రారంభించారు. మీ కాలంలో చేసిన పాపాలను కప్పిపుచ్చుకోవడానికి మా ఎమ్మెల్యే పై బురద చల్లితే ప్రజలు చూస్తూ ఊరుకోరు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొండి.చిల్లర రాజకీయాల కోసం ప్రజలను రెచ్చగొట్టడం మానుకోవాలి అని హితవు పలికారు.

# సర్వీస్ రోడ్డు కోసం డబుల్ బెడ్‌రూమ్ బాధితుల ధర్నా





**-నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్**

**పెబ్బేరు, ఆగస్టు 10 (నినాదం):** డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వాసులకు సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బాధితులు సోమవారం పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు.నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీనివాసుల మృతదేహంతో ధర్నానిర్వహించి అధికారుల దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు. డబుల్‌బెడ్‌రూమ్ కాలనీ నుంచి పెబ్బేరు పట్టణంలోకి నిత్యం రాకపోకలు సాగించాల్సివస్తోందని కాలనీ వాసులు తెలిపారు. జీవనోపాధి, నిత్యావసరాలు, వైద్యం,విద్య తదితర అవసరాల కోసం పట్టణానికి రావాల్సిన పరిస్థితి ఉందన్నారు.అయితే కాలనీ నుంచి పట్టణానికి సురక్షితమైన రాకపోకల మార్గం లేకపోవడంతోతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ నుంచిపట్టణానికి కాలినడకన వెళ్లాలంటే దాదాపు రెండు కిలోమీటర్ల దూరం చుట్టూతిరిగి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. సమయం, శ్రమ ఆదా కోసం ద్విచక్రవాహనాలపై రాకపోకలు సాగించాల్సి వస్తోందన్నారు. ఈ క్రమంలో ప్రధాన రహదారినిదాటడంతో పాటు, కొన్ని సందర్భాల్లో ప్రమాదకరంగా ఎదురుదిశలో ప్రయాణించాల్సివస్తోందని పేర్కొన్నారు. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలతో తరచూ ప్రమాదాలుజరుగుతున్నాయని, ఇప్పటికే పలువురు ప్రమాదాల బారినపడి కుటుంబాలకు దూరమ య్యారని కన్నీటి పర్యంతమయ్యారు. తాజాగా ఆదివారం జరిగిన రోడ్డుప్ర మాదంలో శ్రీనివాసులు మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు.

ప్రాణాలు పోయే వరకు పట్టించుకోరా? తమ సమస్యను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారంలభించలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వీస్ రోడ్డు లేకపోవడంవల్ల ప్రతి రోజు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగించాల్సివస్తోందన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి డబుల్ బెడ్‌రూమ్ కాలనీకిసురక్షితమైన సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలుపునరావృతం కాకుండా వెంటనే తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, రహదారి దాటేప్రాంతంలో అవసరమైన సూచికలు, రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలని కోరారు. తమకుశాశ్వత పరిష్కారం చూపే వరకు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిపోరాటం కొనసాగిస్తామని డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వాసులు స్పష్టం చేశారు. ఈమేరకు డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వాసులు పెబ్బేరు ఎస్సైకి వినతిపత్రంసమర్పించి, సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసి తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలనివిజ్ఞప్తి చేశారు.

## పెబ్బేరు బైపాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### -ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు



**పెబ్బేరు, ఆగస్టు 09 (నినాదం):** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ శివారులోని జాతీయ రహదారి--44పై బాలాజీ దాబా సమీపంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. డబుల్ బెడ్‌రూమ్ కాలనీ నుంచి పెబ్బేరు పట్టణం వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరిని కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. ప్రమాదంలో వాటర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న జె. శ్రీనివాసులు శెట్టి అక్కడికక్కడే మృతి చెందారు. ఆయనతో పాటు ప్రయాణిస్తున్న బజారు హమాలీ బాలకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, అత్యవసర సిబ్బంది క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం బాలకృష్ణను హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాలకృష్ణకు తలకు తీవ్ర గాయాలతో పాటు కాలు, వెన్నెముకకు గాయాలైనట్లు సమాచారం. వైద్యులు అతనికి అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.

**మృతుడి కుటుంబానికి ఆర్యవైశ్యుల చేయూత ...**

ప్రమాదంలో మృతి చెందిన శ్రీనివాసులు శెట్టి కుటుంబానికి పెబ్బేరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న శ్రీనివాసులు శెట్టి మృతితో భార్య,పిల్లలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న స్థానికఆర్యవైశ్యులు బాధిత కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని రూ.74 వేల మేరఆర్థిక సహాయం అందించారు. ఇందులో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కిశ్రీనివాస్ గౌడ్ రూ.5 వేలు, మాజీ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి రూ.10వేలు అందించారు. వీరితో పాటు పలువురు ఆర్యవైశ్యులు, స్థానికులు తమ వంతు సహాయాన్ని అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.



## కొండ్రావు పల్లిలో సిపిఐ జెండా ఆవిష్కరణ

**కోడేరు ఆగస్టు 15( నినాదం):** కోడేరు మండల పరిధిలోని కొండరావుపల్లి గ్రామంలో సోమవారం నాడు సిపిఐ పార్టీ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎండి ఫయాజ్. ఆవిష్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారం భూమి హక్కులు ఉపాధి కల్పన లక్ష్యంగా సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర సోమవారానికి ఐదవ రోజు కొండ రావు పల్లికి చేరుకొని జండా ఆవిష్కరణ చేశారు నిరుద్యోగం నిత్యవసర ధరలకు అనుగుణంగా నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ప్రభుత్వ వ్యతిరేక విధానాలకై పోరాటం కొనసాగిస్తామని అన్నారు.

# పోషమ్మ తల్లి సేవలో మహిళల భక్తి పారవశ్యం



**యైటింక్లయిన్ కాలనీ, ఆగస్టు 10,(నినాదం):** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని యైటింక్లయిన్ కాలనీలో సోమవారం పోషమ్మ బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అభయ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్, వ్యవస్థాపక అధ్యక్షురాలు వెల్ది కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగురంగుల సంప్రదాయ చీరలు ధరించి, తలపై అలంకరించిన బోనాలను మోస్తూ మహిళలు ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. డప్పుల మోతలు, మంగళహారతులు, సాంప్రదాయ నృత్యాలు, భక్తిగీతాల నడుమ సాగిన బోనాల ఊరేగింపు కాలనీలో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. అనంతరం పోషమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలను సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.వెల్ది అనంతరములు, రంగిశెట్టి వెంకన్న, అంజలి, కాశెట్టి విజయ, చంద్రకళ, బోగిరి రాజేందర్, ఆధ్వర్యంలో వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు చేశారు. మహిళలు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోషమ్మ తల్లి ఆశీస్సులు పొందారు. సంప్రదాయబద్ధంగా నిర్వహిం చిన బోనాల వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## కాంగ్రెస్ చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలి



**అమరచింత, ఆగస్టు 10, (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేటట్లు చూడాలని కాంగ్రెస్ పార్టీ అమరచింత మండల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ శ్రీహరి, టాడి కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం.నాగరాజు గౌడ్ ఆదేశాల మేరకు మండలంలోని మిట్ట నందిమల్ల చింతరెడ్డిపల్లి గ్రామాలలో స్థానిక నాయకులు సర్పంచులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర మంత్రిగా వాకిటి శ్రీహరి అమరచింత మండలానికి చేస్తున్న కృషిని గడపగడపకు తెలుపాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మిట్ట నందిమల్ల, చింతరెడ్డిపల్లి సర్పంచులు వడ్డే శ్రీనివాసులు, వెంకటేశ్వర్ రెడ్డి ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మోడి సర్కార్ తీరుపై ఆగ్రహించిన కార్మికులు

- నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి
- 12వ వేజ్‌బోర్డు కమిటీని ఏర్పాటు చేయాలి
- ఆర్జీ-2 జీఎం కార్యాలయం ఎదుట జేఏసీ ధర్నా



**యైటింక్లయిన్ కాలనీ, ఆగస్టు 10,(నినాదం):** బొగ్గు గని కార్మికుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, 12వ వేజ్‌బోర్డు కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దేశవ్యాప్త నిరసనలో భాగంగా నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏఐటీయూసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి శ్యాంసన్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వై.వి.రావు, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కందుకూరి రాజారత్నం, బ్రాంచ్ కార్యదర్శి గంధం సాంబశివరావు, సహాయ కార్యదర్శి ఆవుల రవికుమార్,వకీల్ పల్లి మైన్ పిట్ సెక్రటరీ బొంత రాజు, ఐఎన్‌టీ యూసీ నుంచి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణరెడ్డి, అక్రం, సాలిగమ మల్లేశ్, కొంగరి రవీందర్, సీఐటీయూ నుంచి బ్రాంచ్ కార్యదర్శి కుంట ప్రవీణ్, భూమ య్య, వెంకటయ్య, వినయ్, హెచ్‌ఎంఎస్ నుంచి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రత్నాకర్‌రెడ్డి, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ దావూ రమేష్, పిట్ సెక్రటరీ రాంప్రసాద్, వకీల్‌పల్లి పిట్ సెక్రటరీ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియాతో పాటు సింగరేణిలోని అన్ని ఏరియా జీఎం కార్యాలయాల ఎదుట కార్మికుల సమస్యలపై నిరసనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బొగ్గు గని కార్మికుల 12వ వేతన ఒప్పందానికి సంబంధించిన కమిటీని ఆలస్యం చేయకుండా ఏర్పాటు చేసి, వేతన చర్చలను వెంటనే ప్రారంభించాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కార్మికుల హక్కులకు భంగం కలిగే ప్రమాదం ఉందని, వాటిని రద్దు చేయాల్సిందేనని నాయకులు స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం జేఏసీ భవిష్యత్‌లో ఇచ్చే పిలుపులకు కార్మికులంతా ఐక్యంగా స్పందించి ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం జేఏసీ నాయకులు కార్మికుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏరియా జీఎంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటపలుకుల మహేందర్, సెగ్గం శంకర్, బొంత రాజు, కుమారస్వామి, తాళ్లపల్లి నారాయణ, వెంకటేష్, కల్వచర్ల రవీందర్, సాగే కృష్ణ, గట్టయ్య, రాజేంద్రప్రసాద్, తోట తిరుపతి, సాదరీ రమేష్, వెంకటస్వామి, జాడి ఆంజనేయులు, రంజిత్, శివ, పోషం నల్లమధు, అశోక్, రాజు, మంద ఆంజనేయులు, మీసాల రమేష్, రాకేష్, సుధీర్, జైన్, సురేష్, అటుకుల రవీందర్‌రెడ్డి, గోపాల భూమయ్య, మేకల శ్రీను, యటం కృష్ణ, ప్రవీణ్, సైదులు, కంది శ్రీను, ఆర్.తిరుపతి, అరె మల్లేష్, నవీన్, ఎస్.రాజు, నరసింహ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# "దేశమంతా ఒకటే పండుగ.. ప్రతి ఇంటిపై ఎగరాలి మువ్వన్నెల జెండా

### బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్



**జగిత్యాల, ఆగస్టు, 10:** "దేశ మంతా ఒకటే పండుగ.. ప్రతి ఇంటిపై ఎగరాలి మువ్వన్నెల జెండా నిండుగా" అనే స్ఫూర్తితో ప్రతి భారతీయుడు హర్ ఘర్ తిరంగాలో భాగస్వామి కావాలని బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్ పిలుపునిచ్చారు.లిహర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటా మువ్వ న్నెల జెండా ఎగరాలని భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా"భాగంగా బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా నారపాక అశోక్ మాట్లాడుతూ, "దేశ మంతా ఒకటే పండుగ.. ప్రతి ఇంటిపై ఎగరాలి మువ్వ న్నెల జెండా నిండుగా" అనే స్ఫూర్తితో ప్రతిభారతీయుడు హర్ ఘర్ తిరంగా" లో భాగస్వామి కావాలన్నారు. నేటి నుంచి 15వ తేదీ వరకు ప్రతి ఇంటిపై మన జాతీయ పతాకమైన మువ్వన్నెల జెండా గర్వంగా ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని ఆయన కోరారు. జాతీయ జెండా కేవలం ఒక వస్త్రం కాదని, అది భారతదేశ సార్వభౌమత్వానికి, స్వాతంత్ర్యానికి, త్యాగాలకు, జాతీయ గౌరవానికి ప్రతీక అని అన్నారు. కాషాయ రంగు ధైర్యం, త్యాగానికి, తెలుపు శాంతి, సత్యానికి, ఆకుపచ్చ అభివృద్ధి, శ్రేయస్సుకు ప్రతీకలుగా నిలుస్తాయని, మధ్యలోని అశోక చక్రం ధర్మం,న్యాయం, నిరంతర ప్రగతి, కర్తవ్య నిష్ఠ కు ప్రతీక అని పేర్కొన్నారు. ఎందరో స్వాతంత్ర్య సమర యోధులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి మనకు స్వేచ్ఛా భారతాన్ని అందించారని, వారి త్యాగాల స్మరించుకోవ డం ప్రతి భారతీయుడి బాధ్యత అని అశోక్ పేర్కొన్నారు. "మన ఇంటిపై జాతీయ జెండాను ఎగుర వేయడం అంటే కేవలం ఒక కార్యక్రమంలో పాల్గొనడం కాదు.. మన దేశంపై ఉన్న ప్రేమను, గౌరవాన్ని, బాధ్యత ప్రపంచానికి చాటిచెప్పడం" అని అన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేయడంతో పాటు బంధువులు, స్నేహితులు, ఇరుగుపొరుగు వారిని కూడా హర్ ఘర్ తిరంగాలో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. జాతి, మతం, ప్రాంతం, భాషలకు అతీతంగా భారతీయులు ఒక్కతాటిపైకి తీసుకువచ్చే శక్తి మన జాతీయ జెండాకు ఉందని, మువ్వన్నెల జెండా సాక్షిగా మన ఐక్యతను, దేశ భక్తి ఎలుగెత్తి చాటుదామని అన్నారు."ఒక జెండా.. ఒక దేశం.. ఒక భావన.. భారత దేశం" అనే స్ఫూర్తితో ప్రతి భారతీయుడు దేశ ప్రగతిలో బాధ్యతను నిర్వర్తించాలని నారపాక అశోక్ కోరారు.ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలని, ప్రతి హృదయంలో భారత మాతపై గౌరవం, దేశభక్తి, జాతీయ ఐక్యత నిండాలని ఆకాంక్షించారు.

# బీజేపీ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై సమరభేరి

- కార్మిక హక్కుల పరిరక్షణకు పాదయాత్ర
- 11న కమాన్‌పూర్‌కు చేరుకోనున్న జాతా
- బహిరంగ సభను జయప్రదం చేయాలి
- మండల కార్యదర్శి కందుకూరి రాజరత్నం

**యైటింక్లయిన్ కాలనీ, ఆగస్టు 10,(నినాదం):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై సీపీఐ సమరభేరి మోగిస్తోందని ఆ పార్టీ కమాన్‌పూర్ మండల కార్యదర్శి కందుకూరి రాజరత్నం అన్నారు. సోమవారం స్థానిక ఏఐటీయూసీ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు..దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కార్మికుల హక్కులకు భంగం కలిగించేలా లేబర్ కోడ్లను అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. పెద్దపల్లి జిల్లాలో కొనసాగుతున్న ఈ జాతా ఆగస్టు 11న మంగళవారం సాయంత్రం 4 గంటలకు కమాన్‌పూర్ మండల కేంద్రానికి చేరుకుంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రజలు, కార్మికులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాదయాత్రలో పాల్గొని జాతాకు స్వాగతం పలకాలని కోరారు. అనంతరం ఎనిమిదో కాలనీలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పాద యాత్ర వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఆవుల రవికుమార్, నల్ల మదన్న, ఎం. మహేందర్, తాళ్లపల్లి నారాయణ, జాడి ఆంజనేయులు, సాగే కృష్ణ, అక్రం, సాంబన్న, అనిల్, రాయలింగు గట్టయ్య, పోషం, నీలం మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురం - దమ్మపేట

# రహదారిపై 'మృత్యు మలుపు'

**మొదటి పేజీ తరువాయి...**

**ప్రమాదకర మలుపు వద్ద కరవైన హెచ్చరిక బోర్డులు..**

మలుపు తిరిగే చోటే వాహనదారులకు ఈ మూలమలుపు ఒక ఎత్తుపల్లాల మ లుపులా ఉంది. అంతే కాకుండా దట్ట మైన పొదలతో కమ్ముయడంతో దూరం నుండి వేగంగా వచ్చే వాహనదారులకు అవతలి వైపు నుండి వచ్చే లారీలు, బస్సులు లేదా ద్విచక్ర వాహనాలు అస్సలు కనిపించవు. దీనికి తోడు, అత్యంత ప్రమాదకరమైన ఈ మూలమలుపు మలుపు తిరిగే ప్రధాన కేంద్రంలోనే రహదారిపై వాహనదా రులను బలితీసుకునేలా పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు మధ్య భాగం పూర్తిగా దెబ్బతిని మోకాళ్ల లోతున గోతులు పడ్డాయి. వాహనాలు మలుపు తిరిగే ఆ క్లిష్ట సమయంలోనే ఈ పెద్ద గుంతలు అడ్డురావడంతో, నడిపేవారు అప్రమత్తం కాలేకపోతున్నారు. ఆ గుంతలను తప్పించే క్రమంలో వాహనాలు అదుపుతప్పి పక్కనే ఉన్న లోయల్లోకి, పొలాల్లోకి దూసుకెళ్లే ప్రమాదం ఉంది. వర్షపు నీరు చేరి కంటికి కనబడకుండా ఉండే ఈ లోతైన గోతుల వల్ల ద్విచక్ర వాహనదారులు నిత్యం అల్లాడిపోతు న్నారు. సాధారణ రోజుల్లోనే కాకుండా వర్షాకాలంలో ఈ రోడ్డుపై ప్రయాణం నరకప్రాయంగా మారింది.

**సూచిక బోర్డుల్లేవు.. రక్షణ కరవు..**

నిత్యం తృటిలో తప్పుతున్న ప్రమాదాలు! ఇలాంటి అత్యంత సున్నితమైన ప్రమాదకర మలుపుల వద్ద రోడ్డు రక్షణ నిబంధనల ప్రకారం.. కనీసం అర కిలోమీటరు ముందే 'ప్రమాదకర ప్రాంతం' లేదా 'వేగాన్ని తగ్గించండి' వంటి ప్రకాశవంతమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. కానీ ఇక్కడ కనుచూపు మేరలో ఒక్క సూచిక బోర్డు కూడా లేదు. అలాగే రోడ్డు అంచున ఎలాంటి రక్షణ గోడ కానీ, రాత్రి వేళల్లో మలుపును సూచించే ప్రకాశవంతమైన ప్రతిబింబకాలు కానీ లేకపోవడం అధికారుల ఘోర నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. కొత్తగా ఈ మార్గంలో ప్రయాణించే వారు ఇక్కడి మలుపును, పెద్ద గుంతలను గమనించలేక నేరుగా ప్రమాదాల బారిన పడుతున్నారు.

**నిధులు ఉన్నా నిర్లక్ష్యమేనా..?వాహనదారుల ఆవేదన**

ఒకవైపు నియోజకవర్గంలో కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని సంబరాలు చేసుకుంటుంటే, మరోవైపు ప్రతిరోజూ ప్రజలు ప్రాణాలు పణంగా పెట్టి ప్రయాణించే ఇలాంటి ప్రధాన రహదా రులను అధికారులు విస్మరించడం వెనుక ఉన్న అంతరార్థం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చిన్నపాటి మరమ్మతులు, ఈ పెద్ద గుంతలను పూడ్చడానికి కూడా రహదారులు, భవనాల శాఖ అధికారులకు మనసు రావడం లేదని వాహనదారులు మండిపడుతున్నారు.

**ప్రమాదాలు జరగకముందే స్పందించండి**

ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి, అమాయకుల ప్రాణాలు గాల్లో కలిశాకే చర్యలు చేపడతారా అని వాహనదారులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిద్రమత్తు వీడి, అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని యుద్ధప్రాతిపదికన స్పందించాలని కోరుతున్నారు. దమ్మపేట – గోపాలపురం రహదారిలోని ఈ 'మృత్యు మలుపు' వద్ద ఏర్పడిన పెద్ద గుంతలను వెంటనే పూడ్చడంతో పాటు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాలన్నారు.

### ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## ఎస్ఐ, కానిస్టేబుల్

# రెండో బ్యాచ్ తరగతులు

**మొదటి పేజీ తరువాయి..**

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి బ్యాచ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన అనుభవంతో రెండో బ్యాచ్‌ను మరింత మెరుగైన ప్రణాళికతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 16వ తేదీ ఆదివారం నుంచి కల్వకుర్తిలోని ఓల్డ్ కృష్ణవేణి జూనియర్ కాలేజీ భవనంలో,తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. శిక్షణలో రాష్ట్రస్థాయి అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన, ప్రతిరోజూ ప్రత్యేక తరగతులు, రోజువారీ పరీక్షలు, వారాంతపు గ్రాండ్ టెస్టులు నిర్వహించనున్నారు. తాజా సిలబస్‌కు అనుగుణంగా పాఠ్యాంశాలను బోధించడంతో పాటు గణితంలో ఇబ్బందులు ఎదుర్కొనే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువత ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించాలని వారు సూచించారు. శిక్షణకు హాజరు కావాలనుకునే అభ్యర్థులు ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 6300553467 నంబర్‌లో సంప్రదించాలని ఈ సందర్భంగా తెలిపారు.

# పెద్ది సేవలు చిరస్మరణీయం



**మొదటి పేజీ తరువాయి...** ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాలోత్ కవితతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ది అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి ఉద్యమ ప్రస్థానం, ప్రజల కోసం ఆయన చేసిన సేవలను నేతలు గుర్తుచేసుకున్నారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి అంతిమయాత్రకు లక్ష మందికి పైగా ప్రజలు, అభిమానులు హాజరయ్యారని కేటీఆర్ అన్నారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు అంతిమయాత్రలో పాల్గొనడం ఆయనకు ప్రజలతో ఉన్న అనుబంధానికి నిదర్శనమన్నారు. పదవిలో ఉన్నప్పుడు మాత్రమే కాకుండా ప్రజల కష్టసుఖాల్లోనూ,భాగస్వామిగా నిలిచిన నాయకుడిగా పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజల మదిలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆశయాలు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు పెడతామని కేటీఆర్ హామీ ఇచ్చారు. నర్సంపేట ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన కృషికి గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఆయన పేరును చిరస్థాయిగా నిలిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారుమాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పెద్ది సుదర్శన్‌రెడ్డి పదవులు, ప్రాణాలు, ఆస్తులను సైతం లెక్కచేయకుండాపోరాడారని అన్నారు. ఉద్యమ సమయంలో ఎదురైన ఎన్నో కష్టాలను ఆయన ధైర్యంగా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ కాలం నాటి జ్ఞాపకాలనుగుర్తుచేసుకుంటూ హరీశ్‌రావు భావోద్వేగానికిగురయ్యారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి యశోద ఆసుపత్రిలో ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడి తుదిశ్వాస విడిచారు ఆయన మరణం పార్టీకి, ఉద్యమ సహచరులకు, నర్సంపేట ప్రాంత ప్రజలకు తీరని లోటన్నారు. ఒక వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించాడన్నది ముఖ్యంకాదని.. ప్రజల గుండెల్లో ఎంతకాలం నిలిచిపోయాడన్నదే గొప్ప విషయమని హరీశ్‌రావు పేర్కొన్నారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి రాజకీయ జీవితాన్ని కేవలం పదవులతో కొలవలేమని నేతలు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగాపాల్గొనడంతో పాటు నర్సంపేట ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు. ప్రజలతో మమేకమై పనిచేయడం, అవసరమైన సమయంలో వారికి అండగా నిలవడం ఆయన రాజకీయ జీవితంలో ప్రత్యేకతగానిలిచిందన్నారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. పెద్ది కుటుంబాన్ని ఒంటరిగా వదలబోమని, పార్టీ పరంగా అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఆయన ఆశయాలనుకొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.సంతాప సభలో పాల్గొన్న నాయకులు పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికియు నివాళులర్పించి, ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు, పార్టీ కార్యకర్తలతో నల్లబెల్లిలో సంతాప సభ ప్రాంగణం కిక్కిరిసింది.రాథోడ్, మాలోత్ కవితతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ది అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి ఉద్యమ ప్రస్థానం, ప్రజల కోసం ఆయన చేసిన సేవలను నేతలు గుర్తుచేసుకున్నారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి అంతిమయాత్రకు లక్ష మందికి పైగా ప్రజలు, అభిమానులు హాజరయ్యారని కేటీఆర్ అన్నారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు అంతిమయాత్రలో పాల్గొనడం ఆయనకు ప్రజలతో ఉన్న అనుబంధానికి నిదర్శనమన్నారు. పదవిలో ఉన్నప్పుడు మాత్రమే కాకుండా ప్రజల కష్టసుఖాల్లోనూ,భాగస్వామిగా నిలిచిన నాయకుడిగా పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజల మదిలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆశయాలు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు పెడతామని కేటీఆర్ హామీ ఇచ్చారు. నర్సంపేట ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన కృషికి గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఆయన పేరును చిరస్థాయిగా నిలిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారుమాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పెద్ది సుదర్శన్‌రెడ్డి పదవులు, ప్రాణాలు, ఆస్తులను సైతం లెక్కచేయకుండాపోరాడారని అన్నారు. ఉద్యమ సమయంలో ఎదురైన ఎన్నో కష్టాలను ఆయన ధైర్యంగా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ కాలం నాటి జ్ఞాపకాలనుగుర్తుచేసుకుంటూ హరీశ్‌రావు భావోద్వేగానికిగురయ్యారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి యశోద ఆసుపత్రిలో ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడి తుదిశ్వాస విడిచారు ఆయన మరణం పార్టీకి, ఉద్యమ సహచరులకు, నర్సంపేట ప్రాంత ప్రజలకు తీరని లోటన్నారు. ఒక వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించాడన్నది ముఖ్యంకాదని.. ప్రజల గుండెల్లో ఎంతకాలం నిలిచిపోయాడన్నదే గొప్ప విషయమని హరీశ్‌రావు పేర్కొన్నారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి రాజకీయ జీవితాన్ని కేవలం పదవులతో కొలవలేమని నేతలు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగాపాల్గొనడంతో పాటు నర్సంపేట ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు. ప్రజలతో మమేకమై పనిచేయడం, అవసరమైన సమయంలో వారికి అండగా నిలవడం ఆయన రాజకీయ జీవితంలో ప్రత్యేకతగానిలిచిందన్నారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. పెద్ది కుటుంబాన్ని ఒంటరిగా వదలబోమని, పార్టీ పరంగా అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఆయన ఆశయాలనుకొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.సంతాప సభలో పాల్గొన్న నాయకులు పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికియు నివాళులర్పించి, ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు, పార్టీ కార్యకర్తలతో నల్లబెల్లిలో సంతాప సభ ప్రాంగణం కిక్కిరిసింది.